ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.08.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతరిక్ష రంగ స్టార్టప్‌లు ప్రభుత్వాలపై నమ్మకాన్ని ఉంచాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. సైక్లింగ్‌ను ఆరోగ్యకరమైన జీవనశైలిలో ఒక భాగం చేసుకోవాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ కోరారు.

3. దేశం ఈరోజు జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటోంది.

4. భారత్, శ్రీలంక జట్ల మధ్య కొలంబోలో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ లో లంచ్ విరామ సమయానికి భారత్ 2 వికెట్ల నష్టానికి 88 పరుగులు చేసింది.

PM-CEO INTERACTION

అంతరిక్ష రంగ స్టార్టప్‌లు ప్రభుత్వాలపై నమ్మకాన్ని ఉంచాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు అంతరిక్ష రంగానికి చెందిన స్టార్టప్ సీఈఓలతో సమావేశమైన సందర్భంగా.... ప్రపంచం నలుమూలల నుండి ప్రతిభను ఆకర్షించగల బలమైన అంతరిక్ష రంగ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి స్థిరంగా ఉండాలని సీఈఓలను కోరారు. అంతరిక్ష రంగంలో తమ భవిష్యత్తును నిర్మించుకోవడానికి ఇష్టపడే గమ్యస్థానంగా భారత్ లో అనుకూలమైన వాతావరణం సృష్టించాలని ఆయన కోరారు.

BYTE-NARENDRA MODI

ఖర్చుల పరంగా భారత్ అత్యంత పోటీతత్వాన్ని, ప్రతిభను కలిగి ఉందని మోదీ అన్నారు.

తద్వారా ప్రపంచ అంతరిక్ష రంగంలో ప్రముఖ దేశంగా భారత్ వేగంగా స్థిరపడేందుకు దోహదపడుతుందని ప్రధాన మంత్రి తెలిపారు.

NSD

BRICS-CYCLING EVENT

సైక్లింగ్‌ను ఆరోగ్యకరమైన జీవనశైలిలో ఒక భాగం చేసుకోవాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ కోరారు. ఈరోజు విశాఖపట్నంలో జరిగిన బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ... 'ఫిట్ ఇండియా మూవ్‌మెంట్'లో సైక్లింగ్ అంతర్భాగమని అన్నారు. ప్రజలు సైక్లింగ్‌ను అలవర్చుకోవడానికి ఫిట్‌నెస్ సంస్కృతిని ప్రోత్సహించడానికి సండే ఆన్ సైకిల్ దోహదపడుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 1,800 నగరాల్లో ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించారని దాదాపు ఐదు మిలియన్ల యువత ఇందులో పాల్గొన్నారని డాక్టర్ మాండవీయ వెల్లడించారు. శారీరక దారుఢ్యాన్ని మెరుగుపరచడంలో, కాలుష్యాన్ని తగ్గించడంలో సైక్లింగ్ ఒక అద్భుతమైన వ్యాయామమని ఆయన అభివర్ణించారు. ప్రతి ఆదివారం సైక్లింగ్ చేసి ఫిట్‌నెస్‌ను ఒక సాధారణ అలవాటుగా మార్చుకోవాలని ప్రజలను కోరారు.

NSD

ANUPRIYA PATEL - PHARMA INNOVATION

భారతదేశాన్ని కేవలం "ప్రపంచ ఫార్మసీ" అనే గుర్తింపుకే పరిమితం చేయకుండా, పరిశోధన, ఆవిష్కరణలు, అత్యాధునిక సాంకేతికతల ద్వారా ప్రపంచ ప్రయోగశాలగా తీర్చిదిద్దాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ అన్నారు. అహ్మదాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో "ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధస్సును ముందుకు తీసుకెళ్లడం అనే అంశంపై జరిగిన మూడవ ఎడిషన్ IIMA హెల్త్ కేర్ సదస్సు 2026 నుద్దేశించి ఆమె ప్రసంగించారు. ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధస్సు గురించి

చెప్తూ.. AI అనేది మందుల అన్వేషణను వేగవంతం చేస్తుందని, మెరుగైన స్క్రీనింగ్, క్లినికల్ నిర్ణయాలు, వ్యాధిపై నిఘా ద్వారా ఆరోగ్య సంరక్షణను బలపరుస్తుందని చెప్పారు.

NSD

JAISHANKAR-RUSSIA VISIT

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు రష్యాకు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా, వాణిజ్య, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక సహకారానికి సంబంధించి భారత్-రష్యా అంతర్-ప్రభుత్వ కమిషన్ 27వ సదస్సుకు ఆయన సహ-అధ్యక్షత వహిస్తారు. ఈ పర్యటనలో భాగంగా డాక్టర్ జైశంకర్ రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌ను కూడా కలుసుకుని, ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై పరస్పర అభిప్రాయాలను పంచుకుంటారు.

NSD

NATIONAL SPACE DAY

దేశం ఈరోజు జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటోంది. చంద్రయాన్-3 చంద్రుడిపై విజయవంతంగా ల్యాండ్ అయిన సందర్భంగా దేశం ప్రతి సంవత్సరం ఆగస్టు 23న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2023లో ఈ రోజున ఈ అంతరిక్ష నౌక చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ అవతరించడంతో పాటు, ప్రపంచంలోని ప్రముఖ అంతరిక్ష పరిశోధక దేశాల సరసన నిలిచింది.

NSD

VP PM-SPACE DAY

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అంతరిక్ష అన్వేషణలో భారత్ సాధించిన అద్భుతమైన విజయాలు దేశ శాస్త్రీయ నైపుణ్యానికి, నూతన ఆవిష్కరణల స్ఫూర్తికి, విజ్ఞాన సరిహద్దులను మరింత ముందుకు తీసుకువెళ్లాలనే పట్టుదలకు నిదర్శనమని రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక వీడియోను షేర్ చేస్తూ, కొత్త ప్రపంచ వ్యవస్థలో భారతదేశం తన అంతరిక్ష రంగాన్ని నిరంతరం విస్తరిస్తోందని అన్నారు. నేడు Gen-Z ఇంజనీర్లు,

డిజైనర్లు, కోడర్లు, శాస్త్రవేత్తలు కొత్త సాంకేతికతలను సృష్టిస్తున్నారని మోదీ అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలని భారత్ సంకల్పించిందని, ఈ లక్ష్యాన్ని సాకారం చేయడంలో అంతరిక్ష రంగం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

NSD

JITENDRA- SPACE DAY

భారత్ చంద్రయాన్-3 చారిత్రాత్మక విజయాన్ని గుర్తుచేసుకుంటోందని అణు శక్తి, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ప్రగతిశీల దృక్పథంతో ముందుకు సాగుతున్న భారతీయ శాస్త్రవేత్తల విజయాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు.

NSD

RAJNATH- NON VIOLENCE

అహింస, శాంతి భారతదేశ సంస్కృతి అని, ఈ అహింస భావనను ఎవరూ తమ బలహీనతగా భావించే పొరపాటు చేయకూడదని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. దేశ భద్రత, సార్వభౌమాధికారం, గౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ మంత్రి....

Byte- Rajnath Singh

జైన మతం దేశ నాగరికత, సంస్కృతికి గర్వకారణమని, జైన సంప్రదాయాలు, వారసత్వ సంపదను సంరక్షిస్తుందని, ప్రోత్సహిస్తుందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలలో విదేశాల నుండి ఒకప్పుడు చోరీకి గురైన 20కి పైగా పూజ్యనీయమైన తీర్థాంకరుల విగ్రహాలను తిరిగి భారత్ కు తీసుకువచ్చామని ఆయన తెలిపారు.

NSD

CRICKET- IND-SL

భారత్, శ్రీలంక జట్ల మధ్య కొలంబోలో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ లో లంచ్ విరామ సమయానికి భారత్ 2 వికెట్ల నష్టానికి 88 పరుగులు చేసింది. అంతకుముందు టాస్

గెలిచిన భారత్ - బ్యాటింగ్ ఎంచుకుంది. భారత్ తొలి టెస్టును 165 పరుగుల తేడాతో గెలుచుకుని ప్రస్తుతం 1-0 ఆధిక్యంలో ఉంది. ఈ రెండో టెస్టును కూడా గెలిచి సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని టీమిండియా భావిస్తుండగా, శ్రీలంక సిరీస్‌ను సమం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

NSD

IMD WEATHER

ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ అక్కడ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, విదర్భ ప్రాంతాలలో కూడా ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అలాగే రానున్న రెండు మూడు రోజుల్లో మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, కేరళ, మాహే, ఈశాన్య భారత ప్రాంతాలలో కూడా ఇటువంటి వాతావరణం పరిస్థితులే ఉంటాయని పేర్కొంది. అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, బీహార్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో ఈ నెల 25వ తేదీ వరకు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

NSD

REV. NADDA- FERTLIZER

ప్రస్తుత ఖరీఫ్, రాబోయే రబీ సీజన్ల కోసం ఎరువుల శాఖ సన్నాహాలను కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా న్యూఢిల్లీలో సమీక్షించారు. రైతులకు ఎరువులు నిరంతరంగా, అవాంతరాలు లేని సరఫరాను, సమయానికి అందేలా చూడటమే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని నడ్డా పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎరువుల శాఖ కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

NSD

SANJIO 23.08.2026

PM-CEO INTERACTION

Prime Minister Narendra Modi today said that space sector startups have shown their trust in the government. During an interaction with the startup CEOs of the space sector, Mr Modi urged the CEOs to remain consistent in their efforts and build a robust space-sector ecosystem capable of attracting talent from across the world. He noted that an enabling environment must be created in the country where people from across the world see India as the preferred destination to build their careers and future in the space sector.

BYTE-NARENDRA MODI

Mr Modi said that India is highly competitive in terms of cost, and have quality talent with a strong risk-taking capacity. The Prime Minister said that this combination gives the country the potential to establish itself rapidly as a leading player in the global space sector.

BYTE-NARENDRA MODI

SAUMYA/SAKLEN/1037

SANJIO::LAXMI 23.08.2026

BRICS-CYCLING EVENT

Union Minister for Youth Affairs and Sports Dr. Mansukh Mandaviya has called for making cycling a regular part of a healthy lifestyle, highlighting its benefits for fitness and the environment.

Speaking to the media after the BRICS Friendship Cycling Event in Visakhapatnam today, Dr. Mandaviya said cycling is an integral part of the Fit India Movement. He said Prime Minister Narendra Modi's 'Sunday on Cycle' initiative was aimed at encouraging people to adopt cycling and promote a culture of fitness.

Dr. Mandaviya said the initiative was organised today in nearly 1,800 cities, with around five million young people participating across the country. He described cycling as an excellent form of exercise that improves physical fitness and helps reduce pollution. He urged people to participate in cycling every Sunday and make fitness a regular habit.

The BRICS Friendship Cycling Event was organised from the Novotel Hotel to the Sea Harrier and back. BRICS delegates, Union and State Government officials, public representatives, police personnel and a large number of young people participated, highlighting friendship and cooperation among BRICS countries.

Allu Murali/Vijayawada/MAIL/1017

SANJIO DP-I 23/08/26

NATIONAL SPACE DAY

India is celebrating National Space Day today. The country observes the day every year on August 23 to commemorate the historic soft landing of Chandrayaan-3 on the Moon. On this day in 2023, the spacecraft landed near the lunar south polar region, making India the first country to achieve the feat and placing it among the world's leading spacefaring nations.

National Space Day is not only a celebration of a historic achievement, but also an occasion to inspire the younger generation towards space science and innovation. From communication and weather forecasting to navigation and disaster management, space technology is playing an increasingly important role in everyday life. The day also looks ahead to India's ambitious space programme, including human spaceflight and the vision for the coming decades. .... for Akashvani News. **NET/ 1033**

SHUKLA MP-I 23.08.2026

IMD WEATHER

The India Meteorological Department (IMD) has issued an orange color warning for heavy to very heavy rainfall over Chhattisgarh and Odisha today. IMD said that heavy rainfall conditions are expected to prevail over East Uttar Pradesh, Jharkhand, Karnataka, Gangetic West Bengal and Vidarbha for the day. Similar weather conditions have also been forecast for Madhya Pradesh, Uttarakhand, Kerala, Mahe and North Eastern parts of India during the next two to three days.

Meanwhile, Andaman and Nicobar Islands, Andhra Pradesh, Bihar, Tamil Nadu, Puducherry and Karaikal are likely to witness thunderstorms accompanied with lightning and gusty winds till 25th of this month. The Weather Department has also predicted squally weather with wind speed gusting to 60 kilometre per hour, likely to prevail off West Bengal, Odisha, and north Andhra Pradesh coasts adjoining some parts of west-central and northwest Bay of Bengal today.

SAUMYA/0639

SANJIO DP-II 23.08.2026

CRICKET- IND-SL

In Cricket, India were _____ for _____ against hosts Sri Lanka in the second and final Test of the series in Colombo when reports last came in. Earlier, India won the toss and opted to bat. India have made one change to their playing 11, with seasoned Madhya Pradesh all-rounder Saransh Jain making his Test debut. Kuldeep Yadav has been ruled out due to an infection.

The hosts have also been forced into changes. Dinesh Chandimal has been ruled out after suffering a concussion, while Nishan Madushka has been dropped. Kamil Mishara is making his debut, while Pasindu Sooriyabandara also returns to the playing 11.

India won the first Test by 165 runs and currently lead the series 1-0. Team India will look to win the second Test and complete a whitewash, while Sri Lanka will aim to level the series.

MANIK/NET/1016

SHUKLA :: JAIRAJ 23.08.2026

ANUPRIYA PATEL - PHARMA INNOVATION

Union Minister of State for Health and Family Welfare and Chemicals and Fertilizers Anupriya Patel has said that India must move beyond its identity as the "Pharmacy of the World" and emerge as the "Laboratory of the World", driven by research, innovation and emerging technologies. She was addressing the third edition of the IIMA Healthcare Summit 2026 on the theme "Advancing AI in Healthcare" at the Indian Institute of Management Ahmedabad. Highlighting the transformative potential of artificial intelligence in healthcare, she said AI could accelerate drug discovery, enable personalised treatment and strengthen healthcare delivery through improved screening, clinical decision-making and disease surveillance. However, she stressed that the adoption of AI must be safe, responsible and human-centred, with strong safeguards for patient privacy. Ms Patel said, AI must complement, rather than replace, human clinical judgement. She called for greater collaboration among the government, academia, healthcare institutions, startups and industry to move from pilot projects to population-level implementation. Ms Patel said Centres of Excellence for AI in healthcare have been established at AIIMS New Delhi, PGIMER Chandigarh and AIIMS Rishikesh. The Minister also highlighted the government's 5,000 crore rupees Promotion of Research and Innovation in

Pharma-MedTech Sector (PRIP) scheme, aimed at strengthening research and industry-academia collaboration and supporting India’s transition towards innovation-led growth.

DD/0635

SANJIO DP-I 23.08.2026

VP PM-SPACE DAY

Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have extended their greetings on the occasion of National Space Day. In a social media post, Mr Radhakrishnan said that India’s remarkable achievements in space exploration stand as a testament to country's scientific excellence, spirit of innovation and determination to push the frontiers of knowledge. He also saluted country's scientists, engineers and innovators saying that their dedication continues to propel the nation to greater heights and also highlighted country's ambitious missions like Gaganyaan.

Meanwhile, Prime Minister Narendra Modi, while sharing a video on social media, said that in the new global order, India is continuously expanding its space sector. Mr Modi said that today, Gen-Z engineers, designers, coders and scientists are creating new technologies. He also noted that India’s private space talent is creating its own unique identity across the world. The Prime Minister said that India’s space sector is a magnet for global investors.He said that India has resolved to become a developed nation by 2047, and the space sector will play a pivotal role in realizing this vision.

SAUMYA/BHANU/1109

SANJIO DP-I 23.08.2026

JITENDRA- SPACE DAY

Minister of State for Atomic Energy and Space, Dr Jitendra Singh, said on National Space Day, India remembers the historic success of Chandrayaan-3, a remarkable achievement that placed the country among the world’s leading spacefaring nations. In a social media post, Dr Singh said that the achievement of Indian scientists, backed by the progressive vision of Prime Minister Narendra Modi, continues to inspire generations.

He also celebrated the contributions of scientists and innovators and the unstoppable spirit of Viksit Bharat.

<><>SAUMYA/0952

RAJNATH- NON VIOLENCE

Defence Minister Rajnath Singh has asserted that non-violence and peace is India's culture and no one should make the mistake of considering this value of non-violence as its weakness. Mr Singh said that safeguarding the country's security, sovereignty, and honour is the foremost duty of the government. Mr Singh was speaking at a function in New Delhi.

(Byte- Rajnath Singh)

Mr Singh also said that Jain religion is the pride of India's civilisation and culture and Narendra Modi government has given priority to the preservation and promotion of the Jain traditions and heritage. He said, in the past few years, more than 20 revered Tirthankara idols that were stolen at some point in time have been brought back to India from foreign countries.

JAISHANKAR-RUSSIA VISIT

External Affairs Minister Dr S Jaishankar will undertake a two-day official visit to Russia, beginning today. The Minister will co-chair the 27th Session of the India-Russia Inter-Governmental Commission on Trade, Economic, Scientific, Technological and Cultural Cooperation. During the visit, Dr Jaishankar will also meet Russian Foreign Minister Sergey Lavrov and exchange perspectives on regional and global issues.

REV. NADDA- FERTLIZER

Union Minister of Chemicals and Fertilizers Jagat Prakash Nadda reviewed the preparedness of the Department of Fertilizers for the ongoing Kharif and upcoming Rabi seasons **yesterday.** During the meeting held in New Delhi, Secretary and senior officers of the Department of Fertilizers were present. In a social media post, Mr Nadda said that the fertilizer situation remains comfortable. He said, ensuring a continued, uninterrupted supply and timely availability of fertilizers to farmers remains the top priority of the government.